epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 88 | గురువారం | 08.08.2024



# ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన

- కండక్టర్‌ను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్
- 10 గంటల పాటు కదలని బస్సులు



**జనగామ , మన చౌరాస్తా :** కండక్టర్ సస్పెషన్‌ను నిరసిస్తూ జనగామలో ఆర్టీసీ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. దీంతో డిపో నుంచి దాదాపు 10 గంటల పాటు బస్సులు బయటకు రాకపోవడంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు అధికారుల హామీతో మధ్యహ్నం 3 గంటలకు ఉద్యోగులు ఆందోళన విరమించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ నెల 1వ తేదీన హనుమకొండ నుంచి వస్తున్న బస్సులో ఓ గర్భిణి సీట్ విషయంలో వాగ్వాదం చోటుచేసుకుంది. గర్భిణికి సీటు ఇవ్వాలని తోటి ప్రయాణికురాలిని కండక్టర్ కోరారు. అయితే ఆ కండక్టర్‌కి ప్రయాణికురాలికి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంలో ఆమె మధ్యలోనే దిగిపోయిన ప్రయాణికురాలు ఆర్టీసీ అధికారులకు ట్వీట్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ అధికారులు విచారణ చేసి కండక్టర్ ను విధుల నుంచి తొలగిస్తున్నట్లు మెమో జారీ చేశారు. దీన్ని తీవ్రంగా ఖండించిన ఆర్టీసీ ఉద్యోగులు కండక్టర్ శంకర్ కు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని నిరసిస్తూ ఆర్టీసీ డిపో ముందు బుధవారం ధర్నాకు దిగారు. సుమారు 10 గంటల పాటు జనగామ ఆర్టిసి డిపోలో బస్సులు బయటకు రాలేదు. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా జనగామ డిపోకు చెందిన ఒక కండక్టర్‌ను అకారణంగా విధుల నుంచి తప్పించారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని.. అన్ని రకాలుగా విచారణ చేపట్టిన తరవాతనే చర్యలు తీసుకున్నామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్విట్టర్ ఎక్స్‌లో ప్రకటన విడుదల చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలి | 2



తల్లిపాలతోనే పిల్లలకు 3

## సంపూర్ణ ఆరోగ్యం

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా




జనగామలో 2

## లాయర్ల ర్యాలీ

- సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్



నిరుపేదలకు 3

## ప్రభుత్వం అండ

- కాంగ్రెస్ నేత నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్